వికారాబాదు పర్లి శాఖలో అమల్కట్టు స్టేషను తీసివేయుట

వికారాబాదు——బీదరు శాఖకు పూర్వముండిన దానికంటె అధికముగా చేర్చబడిన ట్రైనులో ఘటకందూరు, పర్లి——వైజ్నాథ్ స్టేషనులకు మధ్యనుండు అమల్కట్టు స్టేషను ౧౯౩౮ అక్టోబరు ౧వ తారీఖునుండి మూసివేయబడును. కాబట్టి అక్కడ ఆ తేదీ మొదలుకొని రాకపోకలు జరుగవు.

చీఫ్ కమర్షియల్ మేనేజరు ఆఫీసు ౧౦౦౦
నెంబరు ...
సికింద్రాబాదు ...
తేది ...

ఆజ్ఞచేత
చీఫ్ కమర్షియల్ మేనేజరు

గోలకొండ పత్రిక
శ్రీభావనామ సం॥ భాద్రపద శు॥ ౯
సోమవారము

ప్రభుత్వ ప్రకటనశాఖ క్రొత్త అధికారి

మొన్ననే నిజాంకాలేజి ప్రొఫెసరుగానున్న ప్రకటనశాఖ అధ్యక్షులుగానున్న రెండుపనులు చూచుకొనుచున్న ఖాదిర్ హుసేన్‌గారు తమ పదవిని వదలినారు. వారిస్థానే ప్రొ॥ అలీయారు ఖానుగారు నాజిం అయినారని విని మాకు చాల సంతోషమైనది.

అస్సలు విచారించదగినది యేమనగా యీప్రకటనశాఖ స్థాపితమై ౩—౪ ఏండ్లకుపైగా అయినది. దీనిపై ప్రజలద్రవ్యము ఎంత ఖర్చైనదో మనకు లెక్కలు ప్రత్యేకముగా దొరకలేదు. అయినను ప్రతి సావత్సరము పత్రికల చందాలకు, నౌకర్లకు, అధికార్లకు, అచ్చుకు, షైపునకు, బంగ్లా మున్నగు కచ్చేరీ యవసరములకు మూడునాలుగు లక్షలైనా అయియుండును. కాదందురా, ప్రకటన శాఖవారే సరియైన లెక్కలు చూపించినప్పుడు చూతముగాని లెండి. ఈమొత్తము లీశాఖ యేల ఖర్చుపెట్టుచున్నారు? మనకు ఎవ్వరును తెలుపరు. పిక్తాలుగారు మొదట నాజింగారైనప్పుడు తాము త్వరలోనే ఈశాఖయొక్క నియమములు, ఉద్దేశ్యములు తెలుపుదుమనిరి. కాని నేటివరకు వారు కాని, ఖాదిరు హుసేనుసా॥ గారు కాని తెలుపకపోయిరి.

ప్రకటనశాఖకు పత్రికలతో నెక్కువ సంబంధము కలిగినది. అట్టిచో పిక్తాలు వంటివారే దీనికి తగినవారు. పత్రికలకు వ్యాసముల వ్రాయు నభ్యాసములేని హుసేనుగారిని నాజిముగా చేసియుండిరి. వారికి, పాపము! కాలేజీలో జోరుగా లెక్చరిచ్చే నేర్పుండిన నుండుగాక! వారికి యింగ్లాండులో ౩—౪ ఏండ్లుండినందున మంచి యనుభవముండిన యుండుగాక. సెక్రెటరీకూడ సర్కారీ వజీఫాతో వ్యాసయిన అగుదురుగాక. ఎన్ని యితర సామర్థ్యము లుండినను పత్రికా నిర్వహణము, పత్రికారచన, పత్రికాపద్ధతి [Journalism] సామాన్య విద్యకాదు కవిపుట్టుకచేత యెట్లేర్పడునో సంపాదకుడును అట్లు పరిప్రసాద సంజనితుడుగానుండవలెను గాని ఆ వాసన (nose for news) లేని ఎంతటి మేధాసంపన్నుని తెచ్చిపెట్టినను లాభముండదు. కావున మొన్నిన్నాళ్లు అదే విషయమున నాశ్చర్యపడుచుంటిమి. ప్రకటనశాఖోద్దేశ్యములా తెలియలేదు. తెలుపలేదు. తెలుపుదురో లేదో? దాని పనిని కేవలము పత్రికలపైన నిగరాని యుంచుటా ఆపనిని జిల్లాపోలీసు, బల్దా పోలీసుల ఖుఫ్యాశాఖవారి చేసవనిగాక క్షమించి క్షమించి తర్జుమాలు చేసికొని కత్తిరింపులు కత్తిరించుకొని ఫైళ్లలో అతికించుకొని ఎర పెన్సిళ్ల గుర్తులు గీచుకొనుచు పత్రికాలయముల కాస్థానాస్థిపములతో పోయి సంగతులు క... ము గిటించుచే సుకొనుచున్నారు. ... యితరత్ర [ఉదాహరణార్థము అధికా... ...వైన లంచములు తినిన] కావింపబడిన చాలమంచి ఫలితములు కలిగియుండెడిది. కావున ఇట్లా రెండుకచ్చేరీలవారు పత్రికలవిషయమున మువ్వతిప్పలువడుచుండ, యీ ప్రకటనశాఖవారు ప్రత్యేకముగా శ్రమించు నవసరము కనబడదు.

ఒకవేళ పత్రికలకేమైన పారమును నేర్పుట కేర్పడినదా అని చూచిన, అట్టిదేమియు యీ మూడేండ్లనుండి జరుగలేదు. పత్రికాధిపతులతో కనీసము సంవత్సరమునకు రెండుమారులైన భేటీ యేర్పాటుచేసినవారుకారు. ఇంతవర కొక్కమారైనను పత్రికాధిపతులను పిలిచి కలిసి అభిప్రాయములను కనుగొనినట్లులేదు. మాకు జ్ఞాపకమున్నంతవరకు పిక్తాలుగారు ఒకతూరి పిలిచినారో లేక పిలిచే ఆలోచన చేసినారో అంతే.

అయితే ప్రకటనశాఖ చేయుపనేమి? ఇది బ్రిటిషిండియా శాఖయొక్క నకలు. పత్రికలలో ప్రభుత్వమునకు ప్రతికూలముగునవి, వచ్చునివి, వార్తలువచ్చి వనపరించడము, ప్రభుత్వమువారి పాలిసీని ప్రచారము చేయడము, అప్పుడప్పుడు అక్కడివి యిక్కడివి వార్తలు, కూర్చడము పత్రికలు వేయుసి వేసుకొనకపోసి వాటికి పంపించడము— యివి ప్రకటన శాఖవారు చేయుపని. మనవారును అందాజాగా అదేపని చేసినట్లున్నది.

అయితే యింకేమి చేయవలెనని ప్రశ్నింపవచ్చును. ఆసంగతి తెలుపుట మాపనికాదు. ప్రకటనశాఖవారే ముందు తమ పాలిసీని తెలిపిన తర్వాత మేము, మాయభిప్రాయము తెలుపుమనిన, తెలుపగలము.

మొత్తముపై చెప్పబోయినకథ యేమన ప్రకృతము అధికారులుగావచ్చిన అలీయారుఖాను గారిని మేము స్వయముగా నెరుగము. వారు ముల్కీలని విన్నాము. ఇది మొట్టమొదటి సిఫారసు. ముల్కీలంటే మా పంచప్రాణములు లేచిపోవును రెండవది వారు చాల విశాలభావములు కలవారనియు, యువకులనియు విన్నాము. ఇది రెండవ సిఫారసు. వారిని మేమొకతూరి చూచినాము. ముఖమెంత సుందరమో హృదయమంత సుందరము. ఈ హృదయ సౌందర్యము నందరినాకర్షించి ప్రకటన శాఖయొక్క యభివృద్ధికి చాల తోడ్పడునని మాకు దృఢమైన నమ్మకము కలదు. సంస్కరణీయాంశములను సంస్కరించి తమ ఆఫీసు పత్రికలకు ప్రజలకు, ప్రభుత్వమునకు ఉపయోగించునట్టుల చేయుదురని నమ్ముచున్నాము. త్వరలో యీశాఖయొక్క యుద్దేశ్యముల ప్రణాళిక ప్రకటింతురని కోరుచున్నాము. పత్రికలను ప్రతికూల దృష్టితో చూడక వాటికి సాయపడి వాటసాయ మపేక్షించి తప్పుత్రోవల ద్రొక్కిన సవరించి నాయకుదురని నమ్ముచున్నాము. మనరాష్ట్రములో పలుమారు సంపాదకీయములుకూడ వ్రాయని పత్రికలు కలవు. కావున మనము చర్చించదగిన దెంతయో గలదు.

స్థానిక వార్తలు

వార్షికోత్సవపు తేది మార్పు

ఈపత్రిక గతసంచికలో మామండలి వార్షికోత్సవము ౩వ అబాన్ ౧౩౪౩ ఫసలీ శుక్రవారం సాయంత్రము జరుగునని ప్రకటించియుంటిని కాని, కొన్ని అనివార్యములగు కారణాంతరములచే పై తేదీనాడు వార్షికోత్సవము జరుపజాలకుంటిమి. కావున ౧౦వ అబాను ౧౩౪౩ ఫసలీ, గురువారము సాయంత్రము ౪-౩౦ ఘంటలకు మామండలి వార్షికోత్సవము జరుగును అభిమానులందరును విచ్చేయప్రార్థితులు.

ఇట్లు
బి. వి. రామారావు
కార్యదర్శి.
హైదరాబాదు (దక్షిణ) తెలుగు మండలి,
ఉస్మానియా విశ్వవిద్యాలయ
సర్వ కళాశాల.

పరోపకారిణి యొక స్త్రీ మరణము

గత బుధవారము (౫-౯-౩౪) పగలు శ్రీమతి కేశవమ్మ విషజ్వరపీడితురాలై స్వర్గస్థురాలాయెను. ఈయమ సికందరాబాదులో శ్రీయుత యస్. రామస్వామి (యినుపసామానుల వ్యాపారి) గారి పత్నిమణి. విశ్వకర్మకులము నలంకరించిన గుణవంతురాలు. రామస్వామిగారు సంఘసంస్కరణోత్సాహపూరితులు. వీరియౌదార్యము మధ్యతరగతి జనులలో నిరుపమానము. వీరిగృహము చిన్న అనాథాలయ మనవచ్చును. తమకుటుంబము పెద్దదయ్యును సహాయము కోరిన యనాథ బాలబాలిక వితంతువులను పోషించుచున్నారు. వీరింటిలో రమారమి యిరువది యనాథులున్నారు వీరలకు స్వకుటుంబము వారలకువలెనే భోజన; వస్త్ర విద్యాది సహాయము లివ్వబడుచున్నవి ఇట్టి సంఘోపయోగపనులలో కేశవమ్మగారు అత్యంత భక్తిప్రేమలతో తన భర్తకు తోడ్పడుచుండెను ఆమె అంత్యేష్టి సంస్కారమునకు వీరిమలస్థులును. బంధువులును. స్నేహితులును గుంపులుగుంపులుగావచ్చి జాతరసాగించిరి. రామస్వామిగారు విశ్వకర్మలైన వారికి ఆంగ్లేయభాషనుగూడ తమవలెనే వారిని మంచిపదవికి తెచ్చిరి, పంచవాయి, కులములో బ్రాహ్మణుల దురాచారమును చాలావరకు దూరపరచియున్నారు. వితంతూద్వాహములు చేసిరి వీరిమలము వారిలో కలహములుకలిగిన తాము పంచాయతిద్వారా తీర్పుచేసి న్యాయస్థానము నకెక్కి ధనమాననష్టములను పొందని యటు సుఖమును శాంతియును కలిగించుచున్నారు.

స్వర్గస్థురాలగు కేశవమ్మగారికిని భార్యావియోగ విపత్తు ననుభవించు రామస్వామిగారికిని సర్వేశ్వరుడు శాంతి నిచ్చుగాక!

ఆంధ్ర మహాసభ

„దాశరథి వేంకటాచార్యులు" అనుపేరుగలవారు వ్రాసినట్లున్నట్టియు ఒకలేఖ దస్తూరితో మాట పరిహాసపేర్లు గలిగినట్టియును, ఒక లేఖమాకార్యస్థానమునకు వచ్చినది. దానిలో నిట్లున్నది—

ఓమ్ ఖమ్మము.

తృతీయాంధ్ర మహాజనసభ విషయమున నసంతుష్టులై అస్పృశ్యతాదోష నిర్మూలనాదుల, గమక్ష్యలిచను చర్చింపబడిన. సభ మా కనాకర్షణని యు. మా గ్రామమున జరుగుట మాకిష్టము లేదనియు, గోలకొండ పత్రికయందు ప్రకటింపబడిన ఉత్తర ప్రత్యుత్తరములచూచి అనిష్టులైయున్న వేముగంటి రామకిషన్‌రావు ప్లీడరు వకీలువారు మున్నగువారి సంతకములు — యీక్రింది సుదాహరింప బడినవి.

పవిత్రములగు కాగితముల భూస్థాపన

ఉమార్ సుబహానీ ప్రెసుకాద్రవారు వీనిని టోలీమసీదులో భూస్థాపితము చేసెదరట.

ధ్వనివ్యాపక యంత్రము

ఇది హోబన్సు, మహా గృహములలో మాత్రము ఉదయము ౭ నుండి ౧౧వరకు సాయంత్రము ౬నుండి ౧౦వరకును పెట్టవచ్చుననియు ఇతరసమయములలో కూడదనియు తెలియుచున్నది.

గోలకొండ కవిసంచిక

ప్రాచీన కవులపట్టికకు సాయపడుడు

కేవలము ఆధునిక కవులపద్యముల సమూహాలో తృప్తిపడక ప్రాచీనకవుల పట్టికనువివరములను సంచికానుబంధముగా ప్రకటించుచున్నాము ప్రతిపాఠకుడునుతమతమ ప్రాంతములందుగాంతమునుతెలిసియుండినగానితమవద్ద తాళపత్రగ్రంథములుండినగాని వానియాధారమున ప్రాచీనమహాంధ్రకవులగురించి యీక్రిందివిధమునా ప్రకారము ప్రాసిపంపప్రార్థించుచున్నాము.

౧ కవిపేరు

౨ కవినివాసస్థలము (తాలూకా జిల్లా)

౩. కాలము. (సరిగా తెలియనిచో అందాజ)

౪ రచితగ్రంథములు (అచ్చుద్రితము లెవ్వి అముద్రితము లెవ్వి. ఇవియెచ్చటెచ్చట లభ్యములగును.

ఈవివరములు ఈమాసాంతములోగా పంపిన అనుగ్రహము

౧౦వ సంచికలో ప్రకటింపబడిన సంఖ్యతరువాతివి

౧౭౦ అష్టావధాని తంగుడిగె కృష్ణశాస్త్రి
౧౭౧. పత్తిలకవి
౧౭౨. పులిజాల గోపాలరావు
౧౭౩ చిలుకూరి శ్రీరాములు
౧౭౪. మాటేటి వరవరరావు
౧౭౫ ధర్మవరం గోపాలయ్య
౧౭౬ నంబాకం రాఘవాచార్యులు
౧౭౭ చింతామణి సింగరాచార్యు
౧౭౮ ఆచి రాఘవాచార్యశాస్త్రులు
౧౭౯. పురుషోత్తందాసు
౧౮౦ పాపురం రంగాచార్యులు
౧౮౧. కేశవపట్నం నరసయ్య
౧౮౨ మైలవరం నరసింహశాస్త్రులు
౧౮౩. ఆచి వెంకటాచార్యులు
౧౮౪. ఆమనగల్లు హనుమంతరావు
౧౮౫ మాటేటి గోపాలరావు
౧౮౬. గవ్వా జానకిరామరెడ్డి
౧౮౭, పంతం ఆంజనేయులునాయుడు
౧౮౮ కే వి పురుషోత్తమరావు
౧౮౯. భాగవతుల సీతారామశర్మ
౧౯౦, అవధాన శేషశాస్త్రిగారు
౧౯౧. తెపరు జనరత్నం
౧౯౨. ఖండేరావు రామారావు
౧౯౩ వెల్దెసి లక్ష్మణరావు
౧౯౪ పెండ్యాల ఎంద్రమౌళీశ్వరకవి
౧౯౫ కాకులూరి సీతారామరావు
౧౯౬ వెట్టెం నరహరి
౧౯౭ అయితరాజు కొండలరావు
౧౯౮ గండూరు వెంకటశేషశర్మ
౧౯౯ అల్లూరి శేషయ్యశర్మ
౨౦౦. రంయూల వెంకటనరసింహాచార్యులు
౨౦౧. తమనాటి వెంకటనరసింహాచారి
౨౦౨ మాపెల్లి శ్రీనివాసరావు
౨౦౩. కె యస్ జాషువ
౨౦౪ శ్రీరామల లక్ష్మీనారాయణ
౨౦౫, తూము రామదాసకవి
౨౦౬ ఎనమాముల జగన్నాథాచార్యులు
౨౦౭ పానమాయిల వరదాచార్యులు
౨౦౮. గట్టా చక్రవర్తుల ప్రతాపరాఘవాచార్యులు
౨౦౯, దేవులపల్లి వేంకటాచలపతి
౨౧౦ వీరపల్లి నృసింహాచారి
౨౧౧. ముదిగొండ నరహరిరావు
౨౧౨ ముదిగొండ వీరేశలింగశాస్త్రి
౨౧౩ మల్లిపాం సుందరరాజకవి
౨౧౪. సుండూ రాజమౌళి
౨౧౫. ముదిగొండ విరూపాక్షకవి
౨౧౬ చాగంటి భాస్కరలింగశాస్త్రి
౨౧౭. కొండపల్లి వీరమల్లు
౨౧౮, అత్తలూరి విశ్వనాథశాస్త్రి
౨౧౯, బాలకవి, సుందరాముకి లింగకవి

అగ్ని ప్రమాదములు

(విలేఖరి)

సికింద్రాబాదు, ౨౧-౮-౧౯౩౪:— ది ౩౧ అగస్టు ౧౯౩౪ నాడు సికింద్రాబాదు మార్కెటుబజారులో ఒక మార్వాడికొట్టుకు ఒక మేకవచ్చెను ధాన్యములుతినుటకు కాబోలు! కొట్టుయజమాని దానిని కఱ్ఱతో పొట్టమీదగొట్టగా అది తక్షణం ప్రాణమువిడిచెను.

ది. ౧౯-౮-౩౪ నాడు పాతజైలుకావలియందుగా ఒక కొమటి అలుగకొట్టు ప్రమాదవశమున విస్ఫోటించెను. రాత్రి సుమారు ౧౦ గంటకు ఫైర్ యింజనువచ్చి చల్లార్చెను. ఒక పెద్దపీటమాత్రం సగము కాలిపోయెను యెట్టిపనష్టమేమిలేదు.

జిల్లాల వార్తలు

ప్రజాహిత సమితి కార్యాలయము మార్పు

ప్రజాహితసమితి కార్యాలయము ఖమ్మంమెట్టు తాలూకా స్థలమునకు మార్చితిమి ఉత్తర ప్రత్యుత్తరములు ఖమ్మంమెట్టుకు వ్రాయగలరనులకు ప్రార్థన.

మ. రా. శ్రీ. నేదునూరుల మాణిక్యరావుగారు ౩-౦-౦

వీరు సమితికి ఉదారాలోచయు యిచ్చిన విరాళమును కృతజ్ఞతతో అందుకొనుచున్నాము.

ఖమ్మంమెట్టు కార్యస్థానము ౮-౧-౨-౮౩ — విధేయుడు వెంకట రామారావు కార్యదర్శి

తృతీయాంధ్ర మహాసభాహ్వాన సంఘము

ఇంతవరకు ప్రోగైన విరాళములు

ఇదివరకు ప్రకటింపబడిన వాగ్దానములు రు. ౫౮౫

గోకినేపల్లి (రు. ౫౦)

మ. రా. సీతారామారావుగారు	రు. ౨
,, చావాలింగయ్య	౫
,, మచ్చా చినరామయ్యగారు	౫
,, ,, వేంకట రామయ్యగారు	౨
,, ,, రామయ్యగారు	౨
,, చావా వెంటయ్యగారు	౩
,, మచ్చా సూరయ్యగారు	౨
,, ,, మల్లయ్యగారు	౨
,, రావిళ్ల వేంకయ్యగారు	౨
,, మామిళ్లపల్లి నరసయ్యగారు	౧
,, పయ్యావుల రామయ్యగారు	౨
,, ,, లక్ష్మయ్యగారు	౧
,, మచ్చా బుగ్గయ్యగారు	౨
,, రావిళ్ల లక్ష్మయ్యగారు	౨
,, వానిరెడ్డి వేంకయ్యగారు	౨
,, సుగ్గల శ్రీశైలము గుప్తగారు	౨
,, ,, లక్ష్మీనారాయణ గుప్తగారు	౧
,, మచ్చా కోటయ్యగారు	౨
,, వేముల లక్ష్మయ్యగారు	౨
,, ,, రామయ్యగారు	౧
,, కంచేటి శేషయ్యగారు	౨
,, కరివేళ్ల గోపాల కిష్టయ్యగారు	౨
,, యాదవులు	౩

సుబ్బలగూడెము (రు. [illegible])

,, వనం రాజనర్సింహారావుగారు	౫
,, వనం మోహనరంగారావుగారు	౫
,, చాలా లక్ష్మయ్యగారు	౩
,, ప్రోడుగు వీరయ్యగారు	౩
,, శాఖమూడి పాపయ్యగారు	౧
,, యన్నా నర్సయ్యగారు	౧
,, జక్కుల రాజన్నగారు	౨
,, కొండల గురవయ్యగారు	౨
,, ముత్తవరపు అప్పయ్యగారు	౨
,, మహమ్మదు సోందే సా||	౧
,, ప్రోడుగు రామయ్యగారు	౧
,, తుల్లూరి రామయ్యగారు	౧
,, గొల్లమొచ్చామ వెంకటప్పయ్యగారు	౨
,, అమరినేని రామయ్యగారు	౧
,, నెల్లూరి వీరయ్యగారు	౧
,, పంగోలు బంగారు } హరిజనులు	
,, కోర్ణపుడ చంద్రం } హరిజనులు	౨

మేడేపల్లి (రు. ౨౩)

,, కోటయ్యగారు	౬
,, సామినేని సీతారామయ్యగారు	౨
,, కోట రామలింగయ్యగారు	౨
,, సామినేని చినరామయ్యగారు	౨
,, గుండా రాజన్నగారు	౧
,, పోలకొం[illegible]గారు	౧
,, పచ్చపల్లి కొటయ్యగారు	౨
,, సామినేని రామయ్యగారు	౨
,, దొనికపునేని వెంకటరామయ్యగారు	౪
,, వడ్లవ రామయ్యగారు	
,, మాటూరి లింగయ్యగారు	౨
,, లింగమగారు	౧

పై వాగ్దానములు శ్రీయుతులు కోడికంటి రామారావు కొట్లూరి లక్ష్మీనారాయణరావుగార్ల ప్రచార ఫలితములు వీరి ప్రయత్నములకును గ్రామవాసుల యభిమానమునకును కృతజ్ఞతా వందనములు.

కో. వెంకట రామారావు.
కార్యదర్శి.

మిర్యాలగూడెము వర్తకసంఘసభ

(విలేఖరి)

గత అమావాస్యనాడు శ్రీయుత గుండా రామయ్యగారి అధ్యక్షత క్రింద వర్తకసంఘమువారిసభ సమావేశమైనది సుమారు ౪౦ సభ్యులు పెద్దలును యువకులును వచ్చిరి. ధర్మాదాయము వసూలు చేసికొనవచ్చిరి. కేంద్రసంఘము నుండి వచ్చిన ఉత్తరము చదివి వినుపింపబడినది, కొందరు పెద్దలు ఆనాడు లేనందున వారువచ్చిన తరువాత వారివాలోచించి జవాబువివరముగా వ్రాయవలయునని తీర్మానింపబడినది.

మ. ఘ. ప. నిజాం సంస్థానపురైల్వే

ప్రకటన

వికారబాదు, బీదరు రైల్వే మార్గమందుండిన దానిపై వెంచబడిన లైనులో మైలు నెం. ౧౬౬/౧౮ వద్ద డోంగాపురగేటు హాల్టును ౧-౧౦-౧౯౩౮ నుండి మూసివేయుట

౧౯౩౮ అక్టోబరు ౧వ తారీఖునుండి నెం. ౯ ఎగుమతి, నెం. ౧౦ దిగువ, నెం. ౭ ఎగువ, నెం. ౨౨ దిగువ మిక్సెడుబండ్లు ఖాల్కి, కల్లూరులకుమధ్య [మైలు నెం. ౧౬౬/౧౩] డోంగాపురగేటువద్ద ఆగవు.

(ఆజ్ఞచేత)

సికింద్రాబాదు (దక్కన్) తేది ౭ సెప్టంబరు ౧౯౩౮ టి టి ౬౭/౩౨ — టి. బి. ప్రెవరు చీఫ్ కమర్షియల్ మేనేజరు మరియు చీఫ్ ట్రాన్స్ పోర్టేషన్ సూపరింటెండెంటు

కడపటి వార్తలు

✓ అక్టోబరు మొదటి తేదిలోగానే టిక్కెట్లుకొనవలెను. మీరిన టిక్కెట్లుదొరకవు.

పరమానంద సికింద్రాబాదు మైసూరుదశరా స్పెషలు ట్రెయిను

త్వరపడండి ! ఆలశ్యము అశాభంగము ! !

సదా ప్రయాణముచేయువారికిని, క్రొత్త ప్రదేశములు చూచువారికిని, అట్టి విద్యార్థులకును, యాత్రికులకును వారువీరనలేల నర్వులకును మైసూరును అచ్చటి దశరపండుగ మహోత్సవము చూచుటకును కావేరినదియొక్క కన్నంబాడి, మెట్టూరు ప్రాజెక్టుల చూచుటకును యిది కోరిపెట్టిన సమయము. తక్కువడబ్బుతో ఎక్కువసుఖమును. నిశ్చింతయుకలిగి ప్రయాణముచేయుటకు అనుకూలము కలదు. కావున పరమానంద్ సికింద్రాబాదు మైసూరుదశరా ప్రయాణీకుల స్పెషలు ట్రెయినుకు రావలయునని కోరుచున్నాము.

యీ మహానందకరమగు ప్రయాణము చారిత్రాత్మకమైనదియు, మతసంబంధమైనదియు, విద్యాసంబంధమైనదియు, వృత్తిసంబంధమైనదియునై ఉన్నది. ఏలయనగ బేలూరు, హేలుబీడు ప్రదేశములలోనున్న కేదారేశ్వరునియొక్కయు, హైశలేశ్వరునియొక్కయు దేవాలయములు, అంద విచిత్ర విచిత్రమైన వర్ణింపశరముకాని, శిల్పిపనులుచూడగలము. రామానుజాచార్యులవారు వైష్ణవ మతోద్ధారకులు వారునివసించియున్న మేలుకోటను, జైనమతస్థులకు ముఖ్యమైన శ్రవణబెలుగోల అచ్చటయుండు ౫౭ అడుగులఎత్తుగల శిలావిగ్రహమును, శ్రీరంగపట్టణమునందు శ్రీరంగనాథుని దేవాలయమును, టిప్పుయొక్క దరియాదౌలతుబాగు వేసవిగృహముచూడవచ్చును. మరి కోలారుబంగారుగనులు, శివసముద్రజలపాతము అచ్చటనుండువిద్యుచ్ఛక్తికర్మాగారముచూచుటకు కన్నులకింపుగానుండును. యింకనుమైసూరునందుజరుగుదశరామహోత్సవము అద్భుతము. ఉత్సవమునుగురించి ఎంతవర్ణించినను కొనుటనే అఖిలభారతవస్తుప్రదర్శనము కడుర[illegible]యము. చాలాప్రసిద్ధికెక్కినకృష్ణరాజసాగరము, ఇర్విన్ కెనాల్ (Terrace Gardnes) అనగా మెట్లవలెనుండుతోటలుచూడ చాలమనోరంజనీయము. మరి ప్రపంచమునవున్నప్రాజెక్టులలో నన్నిటికంటెను మహోన్నతమైన మెట్టూరుప్రాజెక్టు, భద్రావతి అయిరన్ వర్క్సు, హంపి- విజయనగరమును చూడగలరు

యీపైచెప్పబడిన స్థలములన్నియు చూచుటకు రైలున ౧౭౦౦ మైళ్లు ప్రయాణముచేయవలెను యీప్రయాణమువలన వీటినన్నిటిని చూచుటకు ౧౫ దినములుపట్టును ఒకవేళ హెచ్చిన హెచ్చును. తగ్గిన తగ్గును

౩వ తరగతి	రూ	౫౫	రెండుపూటలు భోజనము శాఖాహారములతో,
౨వ తరగతి	రూ	౧౨౦	కాఫీఫలహారములతో సహా

యీ స్పెషల్ట్రెయిను సికింద్రాబాదునుండి అక్టోబరు ౧౦వ తేది ప్రొద్దునవదలి మరి అక్టోబరు ౨౫వ తేదికైన లేక ఒకదినం ముందుగనైనా సికింద్రాబాదు చేరును ఈసంచారమునకు ఆకాంక్షకలవారు ఈ స్పెషలుచేత [illegible] కృతార్థులు కావలెనని ప్రార్థించుచున్నాము. వివరములు తెలియగోరు ప్రయాణీకులు క్రిందివారివలన తెలిసికొనవచ్చును:—

C/o గోల్కొండ పత్రిక ఆఫీసు త్రూపుబజారు,హైద్రాబాదు-దక్కన్ యస్. వి. రావు, ఆర్గనైజర్



విశ్వామిత్రుడు
(పాత్రధారి: మాధవపెద్ది వెంకట్రామయ్యగారు)



వేల్ పిక్చర్సువారి "సీతాకళ్యాణమందొక దృశ్యము"

వేలుపిక్చరు వారి మొదటి ఫిలిము పూర్తియగుట

రెండవ పౌరాణిక కథ

వేల్ పిక్చరువారు మొదట తయారు చేయుచున్న "సీతాకళ్యాణము" చాలవరకు పూర్తియైనది. ఇప్పుడు మిగిలియుండునది స్వయంవరరంగము మాత్రమే. దానికై యిదివరకెన్నడుగాని ఏభారతీయ ఫిలిములోగాని చూచియుండబడని గంభీరతగల రంగము ఒకటి నిర్మింపబడినది. ఇందుకై ఏర్పాటు చేయబడిన టెంపేరులు దాదాపు ౨౫-౩౦ అడుగుల పొడవును ౧౦-౧౨ అడుగుల వెడల్పును గలవై యున్నవి; దీనినిబట్టియే సెంటింగులు ఎంతగొప్పవో సులువుగా ఊహింపవచ్చును. తమ పటములను ఏదిగాని మితిమీరినంత మంచిది గాదు అను అభిప్రాయముతో పనిచేయుచున్నట్లున్నది. ఈవిధముగ అన్నిటికంటె శ్రేష్ఠమైనవాటికై ప్రయత్నించుచున్నారనుటకు నిదర్శనముగ వారు స్వయంవరమునకు వివిధరాజులవచ్చు ఊరేగింపు రంగమును తీయుటకై చల్లపల్లికి కొందరిని పంపియున్నారు. ఇతర ఫిలిం కంపెనీలవలెనే వారుకూడ దీనిని మదరాసునగరములో సులువుగా తయారుచేసియుండవచ్చును కాని వారు దానిని సాధ్యమైనంతవరకు నిజమైనదిగ నుండవలెనని కోరిరి. ఇప్పుడు చల్లపల్లి రాజాగారి సహకారముతో ఈరంగము ఈ ఫిలిములో ఒకగొప్ప విశేషముగ నుండగలదని తలచబడుచున్నది. రాజాగారు దయతో మాకు మనుష్యులను కావలసినన్ని గుఱ్ఱములను, ఆరు ఏనుగులను ఏనుగు అంబారీలను పనికై యిచ్చిరి. ఇంతవరకు మాకు చేరినవివేకిలకతలవరకు ఈ అవసరమైనంతవరకు సిద్ధమైనట్లును. వానివలన ఇంతవరకు తయారైన ఫిలిము యొక్క నిడివి హెచ్చినట్లును, ఫిలిం ఎక్కువ ఆకర్షణీయముగా నుండగలదనియు తెలియుచున్నది.

ఇట్లు తెలుగు "సీతాకళ్యాణము" పని ముగియవచ్చుచుండ అరవభాషయందు "మార్కండేయ" అను ఫిలిము తీయుటకు ముందు నటులను సిద్ధపరచు పని ప్రారంభము చేయబడినది. కథావస్తువును బట్టిచూచినచో దానిని ఫిలిము చేయుట కష్టమైనపనియే. ఈమార్కండేయ చరిత్రయందు ప్రకాశించు ఏతసారము ఏమనగా భక్తియు జ్ఞానములు మృత్యువును జయింపగల్గును. ఈకథ "సావిత్రి"లోవలెనే మృత్యువననేమో ప్రత్యక్షముగ నిదర్శనమగునంతవరకు, అనగా శాశ్వతముగా మానవులకందరికిని హృదయంగమముగ నుండగలదు. అంతటి గొప్పవస్తువును ఫిలిముకు అనుకూలము చేయవలెనన్న ఎంతో ఆలోచనపై వ్రాయవలెను. అవ్రాయించుపని యిప్పుడు పూర్తియైనది.

ప్లేగు మలేరియా వ్యాధులు

ఈ వ్యాధుల నివారణకై ప్రభుత్వమువారు శేర్పరచిన అధికారులన్నియను శాశ్వతముగా నుంచుటకు అంగీకరించక అసివలసి వైద్యశాఖ వారి తరఫు పురపాలకసంఘము వారికి కొంత వాదప్రతివాదములు జరిగి తుదకు ఒక సంవత్సరము వరకు మాత్రమే అంగీకరించిరి. శాశ్వతముగా అంగీకరించుటకు నిరాకరించిరి.

సికింద్రాబాదు జిల్లా మున్సిఫ్‌కోర్టులో

యస్. సి. సూటు నెం. ౨౪౬

(సం॥ ౧౯౩౪)

వాది

శేచర్ల వెంకటేశం నరసిమ్ములు, బట్టలవర్తకులు, టొబాకోబజారు, సికింద్రాబాదు [దక్కన్] మేనేజింగు భాగస్థుడు అలకంటి శంకరయ్య ప్రకారము.

బనాం

ప్రతివాదులు

౧ మాసెట్టిలక్ష్మన్న, తండ్రిపేరు వాదికి తెలియదు, సాకిన్ ఏదులకంటి, దుండిగల్లు తాలూకా.

౨. మాసెట్టి రాఘవులు, తండ్రిపేరు వాదికి తెలియదు, సాకిన్ ఏదులకంటి, దుండిగల్లు తాలూకా.

౩. మాసెట్టి పాపయ్య, తండ్రిపేరు వాదికి తెలియదు, సాకిన్ ఏదులకంటి, దుండిగల్లు తాలూకా

తారీఖు ౩౯౧ — — లకు దావా

పై చెప్పిన ప్రతివాది నెం. ౩వారికి,

పై సూటు పేషీ ౧౭-౯-౧౯౩౪ నాడు అయియున్నది. పై చెప్పిన తేదినాడు ఉదయము ౧౧ గంటలకు మీరు స్వయముగా గాని, మీ విషయము తెలిసిన వకీలు ద్వారా గాని హాజరు కావలసినది. అట్లు హాజరుకానిచో దావా మీ పరోక్షముననే విచారణ చేయబడును.

(ఆజ్ఞచేత)

సికింద్రాబాదు దక్కన్	బి. కే. ఆర్. అయ్యంగారు, బి. ఏ. ఎల్. ఎల్. బి.
౧౦ సెప్టంబరు ౧౯౩౪	యూ. ఎమ్. రాఘవన్, బి. ఏ. ఎల్. ఎల్. బి. డి. ఎమ్. అయ్యంగారు, బి. ఏ. ఎల్. ఎల్. బి. జాయింట్ డిప్యూటీ జడ్జి

గోలకొండకవులసంచిక

ఇయ్యది కవితో సామాన్యముగను సంబంధించిన ఈ శ్రేణి గ్రంథరాజము. గనుక మొదట కవితయనగానేమో వివరించుటవసరమని నాతలంపు.

తర్కము, వ్యాకరణము, వేదాంతము, జ్యోతిషము, వైద్యము, సంగీతము, కోకశాస్త్రము మొదలగునవి యెటుల ప్రత్యేకశాస్త్రములై యంతము తెలుగునన్నవో "ఛందశ్శాస్త్రము" అనునదియుకూడ అటులనే వర్ధిల్లుచున్నది. అందులో కొన్ని విషయముల ను ప్రాథమికముగా దిఙ్మాత్ర మిచట సూచించెదను.

క. విద్యల లోపల సత్కవి
విద్య కవిత్వంబు మఱి కవిత్వము ఛందో
వేద్యము............

... ...

అని యనంతుడు చెప్పినచొప్పున ఛందస్సులను తెలుసుకొని పద్యముల వ్రాయుటే కవిత్వము. అట్టి ఛందస్సులు ఈ క్రిందమొదలుకొని ఉత్కృతివరకు మొత్తము ౨౬. యీ ఛంద స్సులను వరుసగా మొదట.

లఘువు గురువు

అని రెండుసంజ్ఞలేర్పడినవి. నూ. శాస్త్ర ఏక మా త్రాం లఘుం ద్విమాత్రే గురుం రితి వదంతి (నన్నయ) అనగా ఒకమాత్ర లఘువునకు రెండుమాత్రలు గురువునకు. (క్షణం చెండి. మాత్రయనగా ఏదియుమాత్రయనుకొని, చిన్నరేక మునకొకమాత్ర పెద్దదానికి రెండుమాత్రలని వైద్యశాస్త్ర ములోనికి దిగకండి) యిచట సూత్రమనగా అక్షరావయ వము లేక అక్షరమనియర్థము.

ఉదా. । యీ చిహ్నము లఘువుని, ।। యీ చిహ్న మునుగురువని కొని దానినే ౧ యిట్లు వ్రాయుదురు. గురు లఘు సమ్మేళనమువలన గణములు పుట్టును (కవిశాస్త్ర పద్ధ గాను సుమండి) మొదట ద్విపదకి నాలుగు తర్వాత త్రిపదకి యెనిమిది, పిదప ౧౬ ముఖ్యగణములు. యింకా ఉపగణాలుంటాయి. వీటిలోని ౩ సూర్యులు ౬ ఇంద్రు లు ౧౮ చంద్రులు (జ్యోతిషమనుకోకండి) గణములకూటమి చే పద్యములు సిద్ధమగును.

నూ వృత్తం జాతిశ్చేఅ ద్వివిధంపద్యం గణైః స్సర్గా త్స్యే స్సంబద్ధం వృత్తంస్యాసుధక ... మాత్రాభిర్య్యాతా జాతి పద్యము నైసర్గిక గణములతో కూర్చబడినయెడల

వృత్తములు

అనియు ఉపగణమాత్రలచేత కూడబడినచో జాతులు. అనియు రెండుతెగలు పై ౨౬ ఛందస్సు లవలన వృత్తములుమాత్రమే బెలుదేరినవి (వేదాంతము గాదండి) మొదటి ఛందస్సువలన ౨ వృత్తములు. ౨ వ ఛం, వలన ౪, ౩ వ ఛం, వలన ౮ వృత్తములు యీవిధము గా ప్రతిఛందస్సునకు రెట్టింపుగా ౨౬ వ ఛందస్సువరకు ౬ కోట్ల ౭౧ లక్ష ౦౮ వేల ౮౬౪ వృత్తములు పుట్టును. అన్ని మొదటినుండి కలియుకూడినచో సర్వసమవృత్తసంఖ్య ౧౩ కోట్ల ౪౨ లక్షల ౧౭ వేల ౭౨౬ అగును. కాని యీ ౨౬ ఛందస్సులయందు వరుసగా శ్రీవృత్తము మొ. వంగర మహాస్రగ్ధర వృత్తము వరకు ౧౨౩ వృత్తములు చెప్పబడెను. యవన్ని యు న ప్రసిద్ధము లే యిక యీ ౧౨౩ వృత్తముల యందు

యతి ప్రాసలు

నూ. ఆద్యోవళి ర్ద్వి తీయోవర్ణః ప్రాసాత్ర గాదపాదే షు స్వస్వవరదేషు పూర్వః ప్రాసస్సర్వేషుచైక ఏవస్యాత్ ప్రతివృత్తమునను మొదటి అక్షరము యతిస్థానముము అన గా యేవృత్తమున కెన్నింట యతిపోవమా తెదనుకూలాక్షర మే పాదమునుమొదట నుండవలెను.) మొదటిపాదములో రెండవఅక్షరమే ప్రాసము పాదపాదమున కిదియేయిదుసుము యతిరమలు పాద పాదమునను భిన్నములు గావచ్చును గాని ప్రాసముమాత్రము నాల్గుచరణముల కొకటే వర్ణముండవల యును. ౭ స్వరయతులు, ౨౧ వ్యంజనయతులు ౧౨ ఉభ యయతులు, ౧ ప్రాసయతి, పిదప ౧౫ యతులు, ౧౪ ప్రా సములు. ఇవి గాలితో తర్కశాస్త్రమును దలచుకోకండి, యిక ఉపజాతిమొదలు ప్రకీర్ణవృత్తములవరకు ఉపవృత్తము లు ౦౦ తర్వాత.

జాతులు

కందము మొ. ఉత్కళికవరకు ౧౨ గలవు యత్తు గాన లక్షణమిందు లో నేయుండు

ఉపజాతులు

సీసము, గీతము. అని రెండువిధములు మాత్రమే అంటే పైన "వృత్తంజాతిశ్చే" అని వన్నయభట్టయును గాదా మరి యీ ఉపవృత్తములు ఉపజాతు లెక్కడివని ప్రశ్నరావచ్చును కా నిసవాలకు నుండి ఒకముఖ్యవిషయముంటే పెంటనేదానికి ఉప వరసను తయారగుట మనపూరాణీ ధర్మము.

ఉదా. ఇంద్రుడు ఉపేంద్రుడు, పాండవులు, ఉపపాండవులు మొ. యిటులే వృత్తములబట్టి ఉపవృత్తములు, జాతులబట్టి, ఉపజాతులు సిద్ధమైనవి గనుక ప్రమాణములే. అర్థభాగమ కావచుడంగీకరించినటు అప్పకవి అనతిచ్చినాడు. యింకటితో సాధారణ కవిత్వతోరణి నిగమింపబడినది. యింకా కవిలోనే విశేషప్రజ్ఞ స్వాతంత్ర్యములు గలిగితే, చిత్రకవిత్వము, గర్భ కవిత్వము, బంధకవిత్వము. అని మూడువిధములుగా కవితవల్ల వచ్చును.

చిత్రకవిత్వము

౧. పద్యమును క్రిందినుండి పైకిచదువుమన్నా వదియును ఛందోబద్ధమై యర్థవంతముగా నుండుట. పెదవులు, పండ్లు, దవుడలు తగులనిఅక్షరములతో పద్యములల్లుట (ఇచ్చట వ్యాకరణములోనికి వద్దన్నా పోతా ఎరెండి) యింకా ఒకటే అక్షరముతో పద్యమునుచెప్పుట.

గర్భకవిత్వము

పైకిలాపై ఒకటేపద్యము. దానిపొట్టలో ౫,౬ ప ద్యాలుంటాయి. పేరుమాత్ర ముదాహరణము. "కాంతీ, ప ద్మాంబాశతి, దరధ్వనితాల, మధురగతి, గర్భోత్పలమాలి కొన్నెత్తును. మొ. అవర్తములు గావు.

బంధ కవిత్వము

ఒకఅక్షరమును మధ్యలోనిలిపి తదితర వర్ణములతో పెంటది పెంటనాని నుండజాలమనునొనుట (సార్ధకము) ఇందు కైయొకచిన్నవి దిర్శనము.

జే	గి	ధా
హ	రి	దు
హా	ప	తా


యిటులే, చక్ర పద్మ, అష్టదళపద్మ నాగ, కంకణ, వృషకంగ, సర్వతోభద్ర మొ. బంధయుతలె కేకములుండును. కవితతిదియేతుడ శాస్త్రములంవంతమలైనను మనవారు ప్రతి దానికోకయవధి నేర్పరచినారు గాథాంశ్యంశర్మను భాష్య శబ్ద వ్యాకరణము జాతికొంత జ్యోతిషము, అనినటులదీనిని బంధాంత కవిత్వమంగును కొటట్టి యిట్టి ఛందశ్శాస్త్రములో నెంతయోకొంతయు కృషిచేసిన నేగాని పిలవనియగలుగను

కం భువిపింఛందము జెలియక
కవితనురచియించుసుమ గడుసుటపెల్లి
వివరంపనేత నెరుగక
తవిలియుమునవాటిపోవ దలముట గాదే.

అన్నా దెప్పుకవి. అయినాయిట్లాగో కష్టపడికవిత్వంసా ధించామయ్యాలంటే "అత్యంత సరససాహిత్యము నొందక కృతిచెప్పువాడు దుష్కవియాగాడే" అని మివాట్లు పెట్టాడు బమ్మెరపోతన. సరససాహిత్యంతనే దేనోగ్రంథంగావాలో, ఆ యింతోకట్టి అదికేనిమా మగ్గబాధుండదుకుంటే "సమస్త స్పర్సర్వాశా స్త్రాణాం సాహిత్యమితర్యతే" అనిన్యమ్మకలంగా కె అవిచ్చాడింకోఅయన కొంట్టి యీగొడవంతా యెందుకని చిందరని యేగ్రంథంలో జూచినా సీసం, గీతం కందం ఉత్పలం, చంపకం, శార్దూలం, మత్తేభం. చివరకొక్కటో చిన్నవృత్తంతుంటే ఉంటుంది. గనుక యీ ౫,౬ పద్యా లుచెప్పనేర్చుకుంటేజాలు లెక్కలేని ప్రావలుదిక్కులేనియ కు లెనదిగ్గానాలెదొక్కటేప్రాస "తుకుకు కిధగపుల్, చఫ జబల్ దసపుల" అన ఒక యతిపద్యంతనే అతోపలకుల గ్రంథాలువ్రాయొచ్చునని తయారవుతున్నారు వారింకోదా లో వికొందరు.

ఆరా యింకచిత్కారము యా ఇవ్వానాక్యసంఘట నంతలోనో తంపికొల్లలోవోదంచేసేగాదా! తప్పుప్పులకో "కాళిదాస మయూరాది కవులకెన కలవుతప్పుని, యుద్ధసముల సయుండి యింకో ఛియనెంటుకకేవారు కొందరు, లలను జరుం టాలుబట్టెదానికంటె యేమోనాలు పద్యాలంకిందయునలున గుహ ఆల్లి అశుధారయని పేరుబెట్టినా "అశుధారాచ్యసమస్యనురిం అంగుళయ్యు లుపమలు శ్లేషలును తేలయుం, పికిని, జాతీయ వి మూనం అందరికీలేదా యిక ప్రాసలు యతి ర్యాలేదని నైప్రమాణకు ఉపలక్షణంగా ప్రచంద్రరావు. చకితప్పుదని చెప్పవానుకోందును. ఫీతక్కా యవజనులఘుము గాదు "జల్లి పదముల వాలును పంకపించి గురువులదు.చోట ఆ పలి" గురువులకొన్నిగూర్చి విరతగూడక యియు పదకకొనయున చ్చుపాలమలై నుండునవిచుకవిమో" యని అట్టాడెప్పకవి. కొ బట్టినుండ వాండ తెరవలేనుప్పు భావకవికతే బాధలేదని మరి కొందరు. ఛాందసంబాగా నేర్చుకోని యీశాస్త్రమునావన లోకాని మనుసునవట్టెదెకొమగాం ప్రపంచం మహానిఠాలం ఆందర్నంటే అదేంతెప్పా. చిన్నరాజ్యం నైజాంమీదికి విసు రుదాం యీ ఊహాపోన్నమనుకొని "నైజాంలో కవులు పూ జ్యం" అనిచెప్పచివరకు తెలిక రేశ్చెరింకా మహాశయులు.

యిట్లాంతరకాల బెలుదేరిరిక్క గటైనున్నారు. మొత్తా నికేదెట్లున్నా వీరంతా అధఃపతితమైయున్న ఆంధ్రభాష్కు ఉద్ధారకులుగదాయని నాసంతోషం. కాని



చం. గణములు ప్రాసముల్ యతులు
కావ్యమునన్గుణముల్ మరెంపకా
రణములుపద్యమల్లను వో
రంకొనుచోనవశ్యోనిభావద్యా
ధణపద బంధశోభలటు బాటిలు
తన్నియమానుసారితన్
స్ఫుటీకరించబలెంగవిత
వినుమెనూనడపించునింపుగన్

ఆనే చాటుధార ప్రకారం బాగా ప్రవేశంజేస్తే అంత గాఆలోచించడం ఆగత్యంలేకుండా ఎట్టివాటలే ఛందోబద్ధంగాసలక్షణంగా వస్తుంటాయి అశుధారాకవులకిది అనుభవమే. లేగినక గణయ ప్రాస లక్షణాలతో గణగణపద్యాలు చెప్పలేకపోయిం అనుకొంటాను. కొనియీనాటంటే ఎక్కి పెనుకటి ధ్యాండసబ్బురతని యొక్క డవిపోతారో ఆదేసినా ఈ వశాబంలోనెలుటి యీవారెంగు కనిపించుకోవాలి అందరికేదిష్టమైతే మనకూ అదేయిష్టం. ఊ, కానిమ్మండి.

ఉత్తిరేశుభకర్మణ్య విఘ్నమస్తు ఈతమహంతో సమంతో
ఉత్తిరేశు ఉకర్మణ్య విఘ్నమస్తు

ఇట్లువిద్వాన్
అచి. వేంకటనృసింహాచార్యశాస్త్రి
అవునూరు. తాII సిరసిల్ల

గోలకొండ కవుల సంచిక

మావంటి వారికై కృపాంతరంగులై యీయు
ద్యమమునకు పూనుకొన్న మీకెంతయో కృతజ్ఞులము
——సరసకవి భట్టర్. అనంతాచార్యులు.

నాందేడు గోదావరి ప్రవాహము

(ప్రిలేఖం,)

వర్షము

ఈమధ్య వర్షములు అధికముగా కురిసినవి కర్షకులు తమతమ పనిపాటలు సర్వవిధముల సాగించినారు. ౨౫-౧౧-రతేవ తేదివరకు మహానదియగు గోదావరి పరిపూర్ణ ప్రవాహము వచ్చుండెను నదీప్రవాహ మెక్కువగుటచే జలమిచుమించుగ నాందేడు పురమును దట్టుచుండెను.

కలరా

నాందేడు జిల్లాలోని తాలూకాలో సర్వసాధారణముగ కలరా ప్రబలియున్నది. ప్రత్యేక ప్రాంతములందు కొన్నికేసులుకూడ జరుగుచున్నవి కేంద్ర స్థానికాధికారులు, యిట్టికలరా దూష్యమాపుట కెంతయు ప్రయత్నించుచున్నారు. విశ్రాంతి యెంతయు ప్రశంసనీయము.

ప్లేగు

నాందేడు జిల్లాలోని కొన్ని ప్రాంతములందు ప్లేగు కూడ ప్రబలియున్నది. ముఖ్యముగ మొగలాయి ప్రాంతములన్నియు కొంత అయినవి ప్రభుత్వము వారు ఎలుకలు పట్టుటకు నారంభించెను. ... ఎలుకలు, పిల్లులని, పిల్లలుకూడ చనిపోవుచున్నవి బహుళ మొగలాయి ప్రాంతములలో ఒకటిరెండు కేసులు జరిగినవి ప్లేగు టీకాలు, సాధారణముగా జరిగినవి.

స్ఫోటకము

ఉండవలసిన వ్యాధులన్నియునుండి. స్ఫోటకముకూడ చేరినది స్ఫోటకమువలన కూడ కొందరు మృత్యుదేవతకు బలిబడుచున్నారు. ఇయ్యది సాధారణముగా చిన్నచిన్న గ్రామములలో ప్రబలియున్నది

పశువ్యాధి

పలువిధములగు పశువ్యాధులు, పశువులను పీడించుచున్నవి. స్థానిక కేంద్రాధికారులిట్టి పశువ్యాధులను నివారించుట కెంతయు ప్రయత్నించుచున్నారు.

ఒహింసా న్యాయాధికారి తబాదలా

లాలాకే మద్దోలువకు, జహీరాను కేంద్రస్థానము, ఇచ్చటి న్యాయాధికారి తబాదలా జరిగినది జిల్లాలోని పరగణాల తాలూకాకు అయినది. వీరితబాదలా సమయమున, పురజనులపై పుడండియు, వకీళ్ళపైపునుండియు, ప్రత్యేకమైన విందులు, సమావేశములు జరిగినవని తెలియుచున్నది

గోకులష్టమి సేవకు అనుమతి లభించకుండుట

శ్రీయుత ఆంధ్రజన కేంద్రసంఘ కార్యదర్శిగారికి
భువనగిరి పౌరుల విజ్ఞప్తి

మహాశయా!

ఈ భువనగిరియందు ప్రతిసంవత్సరము శ్రీకృష్ణజన్మాష్టమి రోజు సేవ (ఊరేగింపు) తీయుచుండినను సర్కారు ఆజ్ఞలేనిది సేవదీయగూడదను గస్తీ వచ్చినప్పటినుండి ఆగిపోయెను. తర్వాత కొంతకాలమునకు ఆజ్ఞకై దరఖాస్తు యిచ్చినను, మంజూరికాలేదు ఈ సంవత్సరముకూడ సేవతీయవలయునని మిక్కిలి యుత్సాహముతో మేమందరముకలసి గోకులష్టమికి నెలపదిహేనుదినములకు ముందు దరఖాస్తుయిచ్చితిమి. నిర్ణీతకాలము చాలుగొనుదినములున్నదనగా జనాబు అవ్వల్ తాలూకదారు సా జిలెదల్ గొండెగారి భువనగిరి దౌరాసమయములో అనుజ్ఞకై మళ్లీదరఖాస్తు ఇచ్చియుంటిమి కాని జరీదు చేవనిమిత్తమై ఇజాజతు మహాశయులే సర్కారునుండి మంజూరుకావలసియుండును. మళ్లీవారే మంజూరి తెప్పించగలమని చెప్పిరి. ఈ సేవ పురాతనమునుండియు తీయబడుచుండునదేసనియు ఆధమపక్షము దేవాలయముచుట్టు నొక్కటింమవ్వుల వాడిలోనైనను తిరుగుటకనుజనిమ్మనిన నదియునుగూడ వీలులేదనిరి. పూర్వమునుండి యీ శ్రేడిల జరుగుచున్న మతాచారములకిట్టి యాటంకముల గలుగజేయుగ పీవి రద్దుకేసుటకు తమరేల ప్రయత్నముచేయకుంటిరో తెలియదు మా యుత్సాహము మా ప్రయత్నములన్నియు నిష్ఫలములైనందున కెంతయు చింతిల్లుచున్నారము ఇకముందుకైనను ఇట్టియాటంకములు లేకుండ గట్టిప్రయత్నము చేసి మాయుత్సాహముల పెంపుజేయుదురని విధేయతతో ప్రార్థించుచున్నాము, మాప్రార్థన మంగీకరింపబడినదయు ఇదే పత్రికముఖమున తెలియపరచెదరని నమ్ముచున్నాము

ఇట్లు
భువనగిరి పురవాసులు
కింద ౨౮ మంది దస్తఖతులుగలవు.

REG. No. N. 45

Reg. No. M. 2185

STAMP

lished by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy